

## ఆన్లైన్ అడ్మిషన్ విధానాన్ని రద్దు చేయాలి: ఎస్ఎఫ్ఐ

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కళాశాల హాస్టల్ లో ఆన్లైన్ అడ్మిషన్ రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి పి. శంకర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రులు గంగుల కమలాకర్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ కళాశాల హాస్టల్లో ఆన్లైన్ అడ్మిషన్ ప్రవేశం పెట్టడం, పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ హాస్టల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక సొంతభవనాల్లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆన్లైన్ అడ్మిషన్ విధానాన్ని రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నందు, శ్రీనాథ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 మంగళవారం 20 జూన్ 2023

## ఫర్టిలైజర్ షాపు తనిఖీ

పెద్దకొత్తపల్లి : మండలంలోని ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ యజమానులు షాపుల్లో నాణ్యతలేని, నకిలీ విత్తనాలను అమ్మితే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ షాపు యజమానులు నాణ్యమైన విత్తనాలను అమ్మాలని, కొన్న రైతుకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. మందులను ఎమ్మార్పీ రేటుకె అమ్మా లన్నారు. అలాగే ప్రతి షాపు యజమాని సూచిక బోర్డును షాప్ ముందు పెట్టాల న్నారు. వాటిపై ఎప్పటికప్పుడు ధరల పట్టిక పై ధరలు వేయాలని, ప్రతి షాపు యజమాని తప్పనిసరిగా లైసెన్సును పొంది ఉండాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ఆదివాసీలకు అందని తాగునీరు

- ఏజెన్సీ వాసులకు మిషన్‌భగీరథ ఏది..?
- ఆరుమండలాల్లో మంచినీటి కొరత..
- పడిపోతున్న భూగర్భ జలాలు.. ఎండిపోతున్న పంటలు
- విలవిలాడుతున్న చెంచులు.
- తాగునీటి కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోక్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జూన్ ముగుస్తున్న ఆశించిన స్థాయిలో వర్షాలు లేక భూగర్భ జలాలు పడిపోతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రధాన నీటి వనరులైన కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తి వంటి రిజర్వాయర్లు అడు గంటాయి.శ్రీశైలం రిజర్వాయర్‌లో 34టీఎమ్‌సీలకు నీటి మట్టం పడిపోయింది.ప్రదానంగా నల్లమల అటవీ ప్రాంతం లోని ఏజెన్సీలో తాగునీటి సమస్య తలెత్తింది. మైదాన ప్రాంతానికి వందల మీటర్ల ఎత్తున ఉన్న నల్లమలలో భూగర్భ జలాలు తక్కువ. వర్షాకాలంలో అయితే వాగులు, చెలిమెల ద్వారా చెంచులు తాగునీటిని వాడుకుంటారు. ఎండాకాలం ముదిరితే వాగులు, చెలిమెలు ఎండిపోతాయి.



చెంచులకు తాగునీటి సమస్య ఏర్పడు తుంది. అమ్రాబాద్,మన్ననూర్,పదర,బల్మూర్, లింగాల మండలాల పరిధిలో ఈ సమస్య తీవ్రంగా ఉంది.ఇక్కడ అత్యధికంగా చెంచులు, గిరిజనులే ఉంటారు. ప్రతి గడపకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందిస్తున్నామని చెబుతున్న పాలకులకు నల్లమల గిరిజనుల సమస్య పట్టడం లేదు. వీరికి తాగునీటి అందించడంలో ఏమాత్రం చిత్తశుద్ధి చూపడం లేదు. చెంచులు కిలోమీటర్ల దూరం వెళ్లి బుగ్గల ద్వారా నీటిని తెచ్చుకొని తాగుతున్నారు. బల్మూర్ మండల కేంద్రంలో ఆదివాసీలు నివసిస్తున్న కాలనీకి నెల రోజులుగా తాగునీరు రావడం లేదు. మైదాన ప్రాంతంలోనే తాగునీరు రాకుంటే ఏజెన్సీ వాసుల్ల పరిస్థితి ఏమిటని ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**నీటిని కొని తాగుతున్నారు..**

తాగునీరు లేక పలు గ్రామాల్లో ఫిల్టర్ చేసిన నీటిని కొనుగోలు చేసి తాగుతున్నారు. 10లీటర్ల బాటిల్‌కు 15రూపాయలు,15లీటర్ల బిందెకు 20రూపాయల చొప్పున అమ్ముతున్నారు.ముఖ్యంగా జాతర్లు, మైసమ్మ ఉత్సవాల్లో నీటి కొరత తీవ్రంగా ఉంది. ఈ సమస్యను అదిగ మించడానికి అధికారులు ఎటివంటి చర్యలు తీసుకోవడం లేదు. పెద్దకొత్తపల్లి మండలం నాయినోనిపల్లి మైసమ్మ దగ్గర నీటి సమస్య తీవ్రంగా ఉంది. మిషన్ భగీరథ నీరు తక్కువగా వస్తుంది. దీంతో మినరల్ వాటర్‌ను కొనుగోలు చేసి తాగుతున్నారు. వేసవిలో మంచినీటిని ఎద్దడిని నివారించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

**రాష్ట్ర ప్రభుత్వం మొన్న అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ తాగునీటి పథకంపై దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సంబురాలు నిర్వహించారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నట్లు ఫ్లెక్సీలు ప్రదర్శించారు.స్వచ్ఛమైన తాగునీరు సంగతేమో కానీ ఏజెన్సీ ప్రాంతాలకు తాగునీరు అందడం లేదు. ముదురుతున్న ఎండలవల్ల భూగర్భజలాలు పడిపోతున్నాయి. దీంతో అటవీ ప్రాంతంలో ఉన్న వాగులు ఎండిపోతున్నాయి.ముఖ్యంగా తాగునీరు లేక గిరిజనులు, చెంచులు విలవిల లాడుతున్నారు.తాగునీరు సరఫరా చేసి చెంచులను ఆదుకోవాలని పలుపార్టీలు డిమాండ్ చేశారు.**

### ప్రతి కుటుంబానికి తాగునీరు అందించాలి..

ఏజెన్సీ ప్రాంతాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. సమస్యను అదిగమించడానికి మిషన్ భగీరథను పున:రుద్ధరణ చేయాల్సి ఉంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత విజయవంతంగా తాగునీరు అందిస్తున్నామని చెబుతున్న పాలకులకు ఏజెన్సీ వాసుల తాగునీటి సమస్య కనిపించడం లేదా. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ వాసుల తాగునీటి సమస్య తీర్చడానికి చర్యలు తీసుకోవాలి. లేనిచో ఆదివాసుల ఆగ్రహానికి గురికాక తప్పదు.

- శంకర్ నాయక్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, బల్మూర్

# ఘనంగా హరితోత్సవం



బాలానగర్‌లో..



జడ్చర్లలో..

- చెట్లే మన భవిష్యత్తు.. జీవనం
- మొక్కలు నాటండి .. పర్యావరణ పరిరక్షణ కాపాడండి
- హరితహారంలో తెలంగాణ మొదటి స్థానం
- మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పాలమూరు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వివిధ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా హరితోత్సవం నిర్వహించారు. సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక శిల్పారామంలో ఏర్పాటు చేసిన హరితోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ మొక్కలు నాటారు. అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు. ఆ తర్వాత కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్, పిల్లలమర్రి, పెద్ద చెరువు, ట్యాంక్ బండ్, శిల్పారామం అభివృద్ధిపై ఏర్పాటు చేసిన డాక్యుమెంటరీని విద్యార్థులతో కలిసి తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణను పచ్చగా మార్చే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా హరితహారం ద్వారా లక్షలాది మొక్కలు నాటడం ప్రణాళిక బద్ధంగా వాటికి సంరక్షించడం ద్వారా నేడు ఎక్కడ చూసినా చెట్లతో పచ్చగా కనిపిస్తున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, కలెక్టర్ రవి నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, సీసీఎఫ్ క్షితిజ, అడిషనల్ కలెక్టర్ సీతారామారావు, డీఎఫ్ఓ సత్యనారాయణ, డీఎస్పీ మహేష్, బీ ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

హన్వాడ :మండల పరిధిలోని అమ్మాపూర్ తాండ కిష్టం పల్లి గేట్ వేపూరు గ్రామాలల్లో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనంజయ గౌడ్ ,ఎంపీఈఓ వెంకటరెడ్డి ,ఏపీఓ సర్పంచులు ప్రజలు పాల్గొన్నారు

జడ్చర్ల : పచ్చబడ్డ పాలమూరులో చిచ్చు పెట్టడానికి కొందరు కుల పిచ్చి గాళ్లు బయలుదేరారని పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.



మహబూబ్ నగర్‌లో..

సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన హరితోత్సవం కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో మొక్కలు నాటారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.తెలంగాణను ఆగం చేసినోళ్లంతా రాష్ట్ర అభివృద్ధి చూసి ఆగమాగం ఆగమవుతున్నారని, కంటి వెలుగు ద్వారా ఎంతో మంది కళ్ళు బాగా చేశాం కానీ కొంతమందికి మాత్రం కంటి పొరలు తొలగడం లేదు రాష్ట్ర అభివృద్ధి కనపడటం లేదు అంటు సెటైర్లు వేశారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో పాలమూరు నియోజకవర్గం నుండి బరిలో ఉంటాడు అంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్, రేవంత్ రెడ్డి పై పరోక్షంగా విమర్శలు చేశారు.పచ్చబడ్డ పాలమూరు జిల్లాపై కొంతమంది విషయం చిమ్ముతున్నారని తెలిపారు. గతంలో మాదిరిగా కుల పిచ్చి మత పిచ్చి గాళ్లు వస్తున్నారు జిల్లా ప్రజలు అప్రమత్తతో ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ చైర్పర్సన్ దొరేపల్లి లక్ష్మీ రవిందర్, తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : నాటిన ప్రతి మొక్కను పెంచే బాధ్యత గ్రామపంచాయతీ తోపాటు మనందరి పైన ఉందని ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ బాలు అన్నారు. హరితోత్సవంలో భాగంగా సోమవారం మిడ్జిల్ రాణిపెట్,వాడియాల్, బోయిన్ పల్లి గ్రామాల్లో ఆయా గ్రామాలలో సర్పంచులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి గ్రామాల్లో చెట్ల పెంపకం ద్వారా హరిత విప్లవానికి నాంది పలికారన్నారు.కార్యక్రమంలో ఎంపీడీఓ సాయి లక్ష్మి,ఎంపీఓ అనురాధ పంచాయతి కార్యదర్శులు సాయన్న,శ్రీను,మధు,సుదర్శన్ సర్పంచ్‌లు రాధిక వెంకట్ రెడ్డి, నిరంజన్,మంగమ్మ,శ్రీను వాసులు ఉప సర్పంచ్ లు పద్మ మల్లయ్య, రామచంద్రయ్య టౌన్ అధ్యక్షులు జగన్ గౌడ్‌నాయకులువెంకటయ్య, సుకుమార్, నర్సింహ,జంగయ్య, సురేష్,ఆంజనేయులు,వెంకటయ్య,అనిల్ పాల్గొన్నారు.

బాలానగర్ : మండల తహశీల్దారు కార్యాలయం ఆవరణలో నాయబ్ తహశీల్దారు దేవేందర్ కేసిరెడ్డి మొక్కలు సోమవారం నాటారు. కార్యక్రమంలో గిర్దావర్లు ఎం ఎం.వెంకట్ రెడ్డి, రాజేశ్వరి, టైపిస్ట్ శంకరి, ఆపరేటర్లు శ్రీరామ్, దవలేష్, వీఆర్ఏలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : గౌరవనీయులు సీఎం కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని అల్ మదీనా కళాశాలలో సోమవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ మొక్కలు నాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ గౌరవనీయులైన సీఎం కేసీఆర్ గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంతో రాష్ట్రంలో ఎక్కడ చూసినా పచ్చదనం కనిపిస్తుందన్నారు.అదే విధంగా హరితహారం స్ఫూర్తితో గౌరవ రాజ్యసభ సభ్యులు సంతోషకుమార్ గారు ప్రారంభించిన గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు వచ్చినట్లు తెలిపారు. ఈ రోజు ఎంతో మంది ఆయా రంగాల ప్రముఖులు గ్రీన్ ఇండియా చాలెంజ్ లో బాగంగా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సజ్జాద్, ముజఫర్ అలీ, గఫార్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



మిడ్జిల్‌లో..







హన్వాడలో..

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీదే అధికారం

- ఘనంగా రాహుల్ గాంధీ వేడుకలు
- వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్‌దే అధికారం
- కాంగ్రెస్ నాయకులు

మహబూబ్ నగర్ :వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్‌దే అధికారమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రయాణీకులకు స్వీట్లు, వాటర్ బాటిళ్లు అందజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.కార్యక్రమాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, సీనియర్ నేత చంద్రకుమార్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్, నాయకులు సిరాజ్ ఖాద్రీ, అజ్మత్‌అలీ, చంద్రశేఖర్, ఫయాజ్, రమేశ్, బాబుమియా, గోపాల్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : దేశంలో విద్వేషాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టినట్లు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి అన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హక్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక బోయపల్లి రెవెన్యూ వార్డులో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న



మహబూబ్‌నగర్ లో..

శివసేనారెడ్డి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారతజోడోయాత్రలో పేదల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుం దని ధీమా వ్యక్తం చేశారు. రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన అబ్దుల్ హక్ ను అభినందించారు. జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హక్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ 53వ జన్మదినం సందర్భంగా 53 మంది రక్తదానం చేశారు.అనంతరం శివసేనారెడ్డి పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, సీనియర్ నేత చంద్రకుమార్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి సీజే బెనహర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాసుయాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, ఎస్సీ, ఎస్టీ విభాగాల అధ్యక్షులు సాయిబాబా, లింగంనాయక్, మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బెక్కరి అనిత, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.సల్మాన్, నాయకులు పీర్ సాధిక్, తాహెర్, అజీజ్, నర్సింహయాదవ్, మల్లు నర్సింహరెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీహరినాయక్, రవికుమార్, నర్సింలు, ఖాదర్, జహంగీర్, శంకర్ నాయక్,అంజనేయులు. భీంరెడ్డి, హరినాయక్, కృష్ణయ్య యాదవ్, మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : దేశంలో రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారంలోకి రావడం కాంగ్రెస్ పార్టీ అని రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అల్వాల్ రెడ్డి, మిడ్జిల్ ఎంపీటీసీలు గౌస్, రాజారెడ్డి, సర్పంచు జంగయ్య. మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, సంపత్ కుమార్, మల్లికార్జున్ రెడ్డి, వార్డు సభ్యులు ఉస్మాన్, బాలస్వామి, పర్వతాలు,నాయకులు జహంగీర్, రామ్ గౌడ్, అశోక్, బంగారు.,శివ, కృష్ణ, ఎంపీపీ బాలరాజ్ జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి, అమ్మపూర్ తాండ సర్పంచ్ శంకర్ నాయక్ ,తండా సర్పంచ్ లక్ష్మీ ,నగేష్ ,వేపూరు సర్పంచ్ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో నేషనల్ హైవే చౌరస్తా దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీ సునీత శ్రీనివాస్ నాయక్,రమేష్ రెడ్డి,గిరి గౌడ్,శివకుమార్,శ్రీకాంత్ రెడ్డి,గోపినాయక్ మండల స్థాయి సీనియర్ నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు





మిడ్జిల్‌లో..

## మధ్యాహ్న భోజన నిర్వహణ కార్మికులకు పాత ఏరియర్స్ చెల్లించాలి : సీఐటీయూ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో మధ్యాహ్న భోజన నిర్వహణ కార్మికులకు పాత ఏరియాస్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై ప్రసంగిస్తూ ప్రభుత్వ స్కూల్లో మధ్యాహ్నం భోజన నిర్వాహకులుగా పనిచేస్తున్న కార్మికులకు 2022 మార్చి 22న అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రెండు వేల రూపాయలు అదనంగా పెంచుతున్నట్లు ప్రకటించి, జీవో ఇచ్చి నేటి వరకు 17 నెలలు గడుస్తున్న ఏరియర్స్ చెల్లించలేదని. ప్రస్తుతము నూతన విద్యా సంవత్సరము పాఠశాలలు తెరవడంతో కొత్త మెనూ ప్రకారంగా కిచిడి ,వెజిటేరియన్ బిర్యానీ, రాగి ముద్ద ,వారానికి మూడు గుడ్లు, రెండు రకాల కూరగాయలు పెట్టాలని మధ్యాహ్న నిర్వహకులపై హెడ్మాస్టర్లు ఎంఈఓ లు ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ధరలు విపరీతంగా పెరిగి అప్పుల పాలైన మధ్యాహ్నం భోజన కార్మికులు బడ్జెట్ పెంచకుండానే అదనంగా కిచిడి బిర్యాని రెండు రకాల కూరగాయలు రాగి ముద్ద పెట్టాలని వత్తిడి చేయడం సమంజసము కాదన్నారు .ఒక్క విద్యార్థికి పది రూపాయల చొప్పున భోజనానికి బడ్జెట్ కేటాయించాలని తెలిపారు. అంగన్వాడీలకు సరఫరా చేస్తున్నట్లుగానే వీరికి గుడ్లు సరఫరా చేయాలని ఇతర సరసమైన ధరలకు వస్తువులు ఇతర సామాగ్రి సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు . నెలకు 15 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు పట్టణ నాయకులు రాజ్ కుమార్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులపై వేధింపు ఆపాలని హెడ్మాస్టర్లు ఎంఈఓల ఒత్తిడి వల్ల మానసిక వేధింపులకు గురై అనేకమంది రోగాల బారిన పడుతున్నారని వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు సిద్ధమ్మ,ఖైరునిసా బేగం ,అరుణ ,బిల్ కిస్ బేగం మాట్లాడుతూ ప్రభుత్వమే ఐడెంటి కార్డులు సరఫరా చేయాలని ,డ్రెస్ కోడ్ ఇవ్వాలని, ప్రమాద బీమా ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని ,వంట షెడ్స్ వంట పాత్రలు ఇతర అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని, అక్షయపాత్ర రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు అనతరం కలెక్టర్ ఏవో శంకర్‌కి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. డీఈవో ఆఫీసులో ఏడి అనసూయకి సూపర్డెంట్ శంభు ప్రసాద్‌కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాణి రమణి ,అబ్బాస్ బి, లక్ష్మమ్మ ,నరసమ్మ ,జయమ్మ కవిత తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేత



నవ తెలంగాణ- జడ్చర్ల

తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం జేఏసీ పిలుపుమేరకు జూలై 6 నుంచి సమ్మెలకు వెళ్తున్న కార్మికులు స్థానిక జడ్చర్ల ఎంపీడీవోకు సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది అందరినీ ఫర్మినేంట్ పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాల పెంచాలన్నారు. అదేవిధంగా మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించి ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. అందుకు ఐడియాక్ట్ 1947 సెక్షన్ 22 అనుసరించి ఈ సమ్మె చేస్తున్నా మన్నారు. సమ్మె నోటీస్‌లో పెట్టిన డిమాండ్లు పరిష్కరించని ఎడల 2023 జూన్ 21 తర్వాత ఏరోజైనా నిరవధిక సమ్మెలోకి వెళ్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో దాదాపు 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారని గుర్తుచేశారు.గత 20, 30 సంవత్సరాలుగా పనులు చేస్తున్నప్పటికీ పంచాయతీ సిబ్బంది పర్మనెంట్ చేయాలన్నారు.పీఆర్సీలో నిర్వహించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి 19వేల రూపాయలు చెల్లించాలన్నారు. ఆ జీవోలోపు జీవో నెంబర్ 60లో పేర్కొన్న వేతనాలను కేటగిరీలుగా పంచాయతీ సిబ్బందికి 15,600/- కరోబార్‌బిల్ కలెక్టర్లకు ఇతర స్కిల్ సిబ్బందికి 19500/-చెల్లించాలని డిమాండ్ చేశారు.2011 జనాభా ప్రాతిపదికన 500 మందికి ఒక కార్మికుడిని నియమించి పనులు చేస్తున్నారు ప్రతి సంవత్సరం జనాభా పెరుగు తున్నదన్నారు. గ్రామాల విస్తరణ పెరిగింది దీంతో ప్రతి గ్రామపంచాయ తీలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా కార్మికులు నియమించాలన్నారు. జీవో నెంబర్ 51 విడుదలకు ముందు పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల అధ్యక్షుడు ఎండి పాషా చంద్రయ్య, నర్సింలు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- కృష్ణ

కృష్ణా మండలంలోని అలంపల్లి గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎమ్మార్పీఎస్ మక్తల్ నియోజకవర్గ కన్వీనర్ జీ కర్రెప్ప ఉపా ధ్యక్షులు బోడి తేజ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బైని అయ్యప్ప, అధికార ప్రతినిధి డి సాయిన్న, ఉపాధ్యక్షుడు బోడి మల్లేష్, ప్రధాన కార్యదర్శి కోళ్ల నరసింహ, కోశాధికారి డి రాజు, ప్రచార కార్యదర్శి కే సురేష్, కార్యదర్శి కోనింటి భీమేష్, కార్యవర్గ సభ్యులుగా బైని సాయిన్న, డి లక్ష్మణ్, దాసరి సుదర్శన్, దిడ్డి వాబయ్య, గడ్డమీద అంజప్ప, బైని అంజప్ప, బైని మహేష్ ఉన్నారు.

## రోగులను మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శ

వనపర్తి : హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నీ వనపర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు రోగులను రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం పరామర్శించారు.పెద్దమందడి మండలం జగత్ పల్లికి చెందిన సుధాకర్ రెడ్డి, వనపర్తి మండలం నాగమ్మ తండాకు చెందిన గమ్నీ, వనపర్తి మండలం కడుకుంట్లకు చెందిన నాగన్నలను ఆస్పత్రిలో కలుసుకొని, వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.



## పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీఐటీయూ



**వనపర్తి :** నిరుపేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పీర్లగుట్టలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చిన వారికి స్థలాలు చూయించాలని, పట్టాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మీ కింద ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.15 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలలో ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇల్లు లేని పేదలంతా వ్యక్తిగత దరఖాస్తులతో జూన్ 24న శనివారం ఉదయం 10 గంటలకు వనపర్తి అంబేద్కర్ చౌక్‌కు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ సభ్యులు సాయిలీల, బీసన్న, ఎస్.రాములు నాయకులు రమిజా బీ, మౌలాలీ, సమీరా బేగం తదితరులు పాల్గొన్నారు.



## రుణమాఫీ చేయాలని ధర్నా



**ఆత్మకూరు :** ఒకేసారి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ.. రైతు సంఘం ఆధ్వర్యంలో తాహసీల్దార్ కార్యాలయం వద్ద చేయాలని సోమ వారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేసి కొత్తగా బ్యాంకులో రుణాలు ఇవ్వాలని, ధరణి ఫోర్టల్లోని లోపాలను సవరించి రైతులను ఆదుకో వాలన్నారు. పంటల నష్టపరిహాన్ని రైతులకు, కౌలు రైతులకు ఇవ్వాలని , పోడు రైతులు అందరిని పట్టా ఇవ్వాలని ,మద్దతు ధర ఇవ్వాలని పేర్కొ న్నారు. సాయి నాథ్ కమిషన్ ప్రకారం నిర్ణయించిన ధర అమలు చేయా లని కోరారు. 2014, 18 ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాన్ని దశల వారీగా అమలు చేయటం వల్ల రైతాంగానికి వడ్డీ భారం ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ఒకేసారి రుణమాఫీ చేయాలని కోరారు. ధరణి లోపాలను సవరించి భూమి రి సర్వే చేసి కొత్త రికార్డులను రూపొందించచాలని కోరారు.పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని, రైతులకు మద్దతు ధర ఇవ్వా లని కోరారు. అనంతరం తాహసీల్దార్ సింధుజకు వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రా బర్ట్, జిల్లా నాయకులు మోషే, భీమన్న, గోవర్ధన్, చిన్నప్ప, నారాయణ, రాజు, కురుమన్న, శివరాములు, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి
- ఘనంగా హరితోత్సవం

**నవతెలంగాణ - వనపర్తి**

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి సూచించారు. సోమవారం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన "హరితోత్సవం" కార్యక్రమానికి కలెక్టర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ దశాబ్ది ఉత్సవ ప్రకృతి వనాన్ని ప్రారంభించి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ మొక్కలు పెంచడం ద్వారా స్వచమైన గాలి అందుతుందన్నారు. ప్రజలు కాలుష్యం బారిన పడకుండా నివారించవచ్చునని పేర్కొన్నారు. ఉదయపు నడక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగమన్నారు. ప్రతి ఒక్కరూ హరితహారం కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటాలని అన్నారు. కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ 9వ విడత హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వనపర్తి జిల్లాలో అటవీ విస్తీర్ణం 7 నుంచి 8 శాతం అభివృద్ధి చెంది నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ ఖాళీ ప్రదేశాలలో, కార్యాల యాలలో, పాఠశాలల్లో, కళాశాలల్లో మొక్కలు నాటాలని ఆదేశించారు. 9వ. విడత హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, డీఎఫ్ఓ నవీన్ రెడ్డి, డి.ఎస్.పి ఆనంద రెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీపీ కమలేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలకేంద్రంతో పాటు మండలంలోని సంగినేనిపల్లి , గోపాల్ దీన్నే, కల్వరాళ్ల ,పులర్చర్ల తదితర గ్రామాల్లో హరిత ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీపనగండ్లలో ఎంపీపీ కమలేశ్వర్ రావుతో పాటు, ప్రజా ప్రతినిధులు, అధికా రులు మొక్కలు నాటారు. పాఠశాల విద్యార్థులు నర్సరీని సందర్శించారు . నర్సరీలో ఏ మొక్కలు పెంచుతున్నారు.. మొక్కల వల్ల కలిగే లాభాలు , శాస్త్రీయ నామాలు, సాధారణ నామాలు లపై అధికారులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కమలేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ నరసింహారెడ్డి ఎంపీడీవో కథలప్ప పంచాయతీ కార్యదర్శి నరేష్ , టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖం, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో..

**ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణం, మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ద ఉత్సవాలలో సోమవారం హరితహార కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఐదవ వార్డు టీజేపీ క్యాంప్ వద్ద మున్సిపల్ వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అయితే ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు ,కౌన్సిలర్లు పోశన్న, చెన్నయ్య, రామకృష్ణ, బాలరాజు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని బాలకిస్తాపురం గ్రామంలో కస్తూరిబా బాలికల విద్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుకారం నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ,ఎంపీపీ బంగారు శ్రీనివాసులు ,వైస్ ఎంపీపీ కోటేశ్వర్ ,జెడ్పీటీసీ శివరంజని, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, కేజీబీవీ ప్రిన్సిపాల్ శివలీల, గ్రామపంచాయతీ కార్యదర్శి మహబూబ్ ఖాన్, మండల పంచాయతీ అధికారి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. కత్తెపల్లిలో జరిగిన హరితహారంలో సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ గౌడ్,టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, వీఆర్పీ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



ఆత్మకూరులో..

**రేవల్లి :** హరితహారం దినోత్సవ సందర్భంగా ఉన్నత పాఠశాలలో, గ్రామ పంచాయితీలో, రోడ్లపై చెట్లు నాటి వాటికి నీళ్ల పోసి ,దాని చుట్టూ రక్షణగా జాలి చుట్టారు. ఈ కార్యక్రమంలో రేవల్లి సెక్రెటరీ కృష్ణ ,స్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్, నాగపూర్ పంచాయతీ సెక్రటరీ చందు, హరిత హారం డిపార్ట్మెంట్ నరసింహ్మా మెడికల్ ఆఫీసర్ శివ జ్యోతి, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పెబ్బేరు :** పెబ్బేరు పురపాలక కేంద్రంలో హరితోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ ఆదేశానుసారం మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ హరితోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ అధ్యక్షతన మున్సిపల్ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం,మత్స్య కళాశాలలో తెలంగాణకు హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు, మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్,సువర్ణ వెంకట రాములు, గోపిబాబు, రామకృష్ణ ,ఎల్ల స్వామి, చిన్న ఎల్లారెడ్డి,అశ్విని సత్యనారాయణ,పద్మ వేణు యాదవ్,సుమతి ఎల్ల య్య యాదవ్, మేనేజర్ గణేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, మత్స్య కళాశాల ఏడీ నాగలక్ష్మి , అధ్యాపకబృందం, కేజీబీవీ ప్రధానోపా ధ్యాయురాలు పద్మ, అధ్యాపక బృందం, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వీపనగండ్లలో..



రేవల్లిలో:



పెబ్బేరులో..

## జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి : ఎస్ఎఫ్ఐ



**ఆత్మకూరు :** అమరచింత పట్టణంలో సోమవారం జీఎస్ భవన్ వద్ద ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా సహా కార్యదర్శి కే రాఘవ మాట్లాడుతూ అమరచింత పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలో ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయని, ఏటా 600 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ కి వెళుతున్నట్లు వివరించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలని లేనిచో విద్యాసంస్థలకు బందుకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వినయ్, చందు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ కేర్ సెంటర్‌కు స్థల పరిశీలన



**కొత్తకోట :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని 6వ వార్డు దండుగడ్డ ఏరియాలో హెల్త్ కేర్ సెంటర్ కు దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటే శ్వర్‌రెడ్డి రూ.20 లక్షలు మంజూరు చేయించగా.. అట్టి పనులు చేపట్టేం దుకు మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్,మున్సిపల్ కమి షనర్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ డీఈ నాగేశ్వరరావు,ఏఈ షబ్బీర్, ప్రా థమిక ఆరోగ్య కేంద్రం అధికారి సమీలు సోమవారం స్థల పరిశీలన చే శారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చింతలపల్లి సంధ్యా రవీ ందర్ రెడ్డి,పద్మ అయ్యన్న, మహేశ్వరి రాములు యాదవ్,హోటల్ రాములు యాదవ్,కో ఆప్షన్ సభ్యులు సుజాత అద్వాని శ్రీను,తహసీన్ వహీద్ అలీ,పట్టణ అధ్యక్షులు బాబు రెడ్డి,అమ డ బాకుల మాజీ సర్పంచ్ మన్యం,బిఆర్ ఎస్ నేత లక్ష్మన్న గారి రవీందర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్‌లకు వార్డు కౌన్సిలర్ చింతలపల్లి సంధ్యా రవిందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## క్షయవ్యాధిగ్రస్తులకు మందుల పంపిణీ

**వీపనగండ్ల :** వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మండలంలోని కల్వరాలలో టీబీ వ్యాధిగ్రస్తులకు సోమవారం మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ఇంటింటికి తిరిగి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వీపనగండ్లకు ఎమ్మెల్యే రాక

**వీపనగండ్ల :** మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవానికి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మండలానికి విచ్చేస్తున్నట్లు జెడ్పీటీసీ మాధురి కిరణ్ గౌడ్, ఎంపీపీ, కమలేశ్వరరావు, మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి , బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ వేరువేరుగా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు వీపనగండ్ల లో మన ఊరు మన బడి ప్రారంభోత్సవానికి, రంగవరంలో గ్రామ పంచాయతీ భవనానికి , పుల్గర్ చర్ల నుంచి శ్రీరంగాపూర్ వరకు బీటీ డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు .మండలంలోని ఆ గ్రామాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## నేటి నుంచి ఉర్సు ఉత్సవాలు

**పెబ్బేరు :** పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో మంగళవారం నుంచి సయ్యద్ షా ఫకీరుల్లా షా ఖాద్రీ ఆల్ చిస్తీ రహమతుల్లా అలై ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి సయ్యద్ మక్బుల్ పాషా ఖాద్రీ సజ్జాదా నషిన్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. మంగళవారం పాత సూగూరు వద్ద వున్న తలిబ్ షా మౌలా ఖాద్రీ దర్గా నుంచి గంధం, సాయంత్రం 6గంటలకు బాజాభజంత్రీలతోబయల్దేరి రాత్రి 10 గంటలకు దర్గాకు చేరుకుంటున్నట్లు తెలిపారు. బుధవారం దీపారాధన, ఖవాలీ, సాంస్కృతిక కార్యక్రమలు, గురువారం ఫతేహతో ఉత్సవాలు ముగు స్తాయని తెలిపారు. అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఉర్సు సంద ర్భంగా దర్గాకు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## ఆత్మకూరు ఎస్ఐగా నరేందర్



**ఆత్మకూరు :** ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా వి నరేందర్ పదవి బాధ్యతలు చేపట్టారు. మాగనూర్ నుంచి బదిలీపై ఆత్మకూర్‌కు వచ్చారు.

## అన్నను చంపిన తమ్ముడు..



**ఆత్మకూరు :** ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో ఆదివారం రాత్రి భూత గాదాల విషయంలో పాక నాటి రామిడ్డిని చంపిన సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ రత్నం, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొంత కాలంగా గ్రామంలో పాకనాటి రాంరెడ్డి ఆయన తమ్ముడు శ్రీనివాసరెడ్డి మధ్య భూతగాదాలు ఉండేవని తెలిపారు. ఆదివారం రాత్రి గ్రామంలో సాయంత్రం రాంరెడ్డి అడవి దగ్గరికి వెళ్ళాడని అయితే అతని తమ్ముడు శ్రీనివాసరెడ్డి, రాంరెడ్డి ఇద్దరు గొడవపడతంతో శ్రీనివాసరెడ్డి అతని కుమారుడు కన్నారెడ్డి ఇద్దరు కలిసి కొట్టి చంపి బావిలో వేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. కుమారుడు శేఖర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం శ్రీనివాసరెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులను పూర్తి చేయాలి : కలెక్టర్



**వనపర్తి :** మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. రామ టాకీస్ వద్ద గల మురికి కాలువపై చేపట్టిన పనులను పరిశీలించి మాట్లాడుతూ మురికి కాలువకు, రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని సూచించారు. కాలువ పనులను పూర్తి చేయాలన్నారు. ఇందిరా పార్క్ వద్ద గల కరెంట్ పోల్స్‌ను పరిశీలించి, వెంటనే వాటిని మార్చాలని, కొత్త పోల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. దుకాణాల ముందు ఏర్పాటు చేసిన పేరుతో కూడిన బోర్డులను తీసివేయాలని, తోపుడు బండ్లను, టీ స్టాల్ లను తీసివేయాలని అ న్నారు. ఇందిరా పార్క్ ను పునరుద్ధరించాలని అన్నారు. మునిసిపల్ పరిధి లోని వివిధ సమస్యలను గుర్తించి, మునిసిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంబడి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహరెడ్డి, కలెక్టరేట్ ఎ.ఓ. విజేందర్ గౌడ్, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## దరఖాస్తు గడువు పొడిగించాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బాల్యానాయక్



**పానగల్ :** అర్హత కలిగిన చేతి వృత్తిదారులకు లక్ష రూపాయల లోన్ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో చివరి తేదీ 20వ తేదీ ఉండడంతో వృత్తి దారులు చాలామంది దరఖాస్తు చేయలేకపోయారని, రాష్ట్ర ప్రభుత్వం గడువు పొడిగించాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్యానాయక్, సీపీఎం మండల కార్యదర్శి జీ. దేవేందర్ కోరారు. దరఖాస్తులు పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. చివరి తేదీ 20 తేదీ గడువు ఉండడంతో ఆదాయం, కులం సర్టిఫికెట్ తాహసీల్దార్ కార్యాలయం నుంచి రావడంలేదని పేర్కొన్నారు. నెట్వర్క్ పనిచేయకపోవడంతో వారంరోజుల నుంచి కులం, ఆదాయం సర్టిఫికెట్ అదించక పోవడంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాహసీల్దార్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి భగత్ భీమయ్య , రైతు సంఘం నాయకులు జములయ్య, సీఐటీయూ నాయకులు వెంకటయ్య, నాయకులు ఎం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలని అమలుపర్చాలి

- జిల్లా అధ్యక్షులు పరమేశ్వర ఆచారి

**వనపర్తి :** తెలంగాణ ప్రభుత్వం విశ్వ బ్రాహ్మణ జాతికి ఇచ్చిన హామీని అమలు పర్చాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. సోమవారం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మంగారి గుడి దగ్గర కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 2016లో గౌరవ సీఎం కెసిఆర్ విశ్వబ్రాహ్మణ జాతికి రూ.250 కోట్లు ప్రకటించి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని చెప్పి, నేటి వరకు అమలు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలుపుకోలేకపోయరని విమర్శించారు. ఇప్పటికైనా విశ్వబ్రాహ్మణ జాతిని గుర్తించి ప్రతి మండలంలో విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలన్నారు. ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భిక్షపతి ఆచారి, కే.సంతోష్ ఆచారి, ఎస్. సత్యనారాయణ చారి, భాస్కరాచారి, హిమవంత ఆచారి పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండీ జబ్బార్

**పానగల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏండీ జబ్బార్ డిమాండ్ చేశారు. సోమవారం పాన్గల్ మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం ఉద్దేశించి రైతు సంఘం రాష్ట్ర నాయకులు మాట్లా డుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మండలంలో నిర్వహించడం జరిగిందన్నారు.ఇండ్లు, ఇండ్ల స్థలాలు పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. పింఛన్ , రేషన్ కార్డు తో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫ్లమైందని విమర్శించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన అన్ని గ్రామాల్లో సర్వే చేపట్టి సర్వేలో వచ్చిన నివేదికపై ప్రజలకు ఐక్యతపరిచి పోరాటానికి కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జి దేవేందర్ , గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం. బాల్యా నాయక్, రైతు సంఘం నాయకులు జమ్ములయ్య కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్, సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటయ్య , డీవైఎఫ్ఐ నాయకులు హనీఫ్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## న్యూట్రిషన్ కిట్స్ అందజేత

**ఆత్మకూరు :** మండలంలోని తిప్పడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా వైద్యాధికారి డాక్టర్ శరత్ గర్భిణులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులకు రెండు విడుతలుగా కిట్లు అందివ్వడం జరుగుతుందని, మొదటి విడత తీసుకున్న తర్వాత , 26 వారంలో రెండో విడత కిట్‌ను జిల్లా ఆసుపత్రిలో గైనకాలజి ద్వారా పొందవద్దని వివరించారు. ముఖ్యంగా ఈ కిట్లు గర్భిణులకు రక్తహీనత అరికట్టడానికి మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందన్నారు. కిట్‌లో హార్లిక్స్, ఐరన్ సిరప్, ఖర్జూరం ,పల్లీలు, తదితర వస్తూవులు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ గౌడ్ , అయూబ్ ఖాన్,ఆశా కార్యకర్తలు , గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల :** ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం అందుతుందని ఎంపీపీ కమలేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉమ్మడి మండలంలోని గ్రామాల్లోని గర్భిణులకు పోషకాహారం కిట్లను ఎంపీపీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, రాజశేఖర్ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెబ్బేరు :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాకేష్‌రెడ్డి, రాముడు ఆధ్వర్యములో గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేశారు. న్యూట్రిషన్ కిట్స్‌లో ఒక కిలో న్యూట్రిమిక్స్ పౌడర్, మూడు ఐరన్ సిరప్‌లు, ఒక కిలో కర్జురా పండ్లు, అర్ధకిలో నెయ్యి, అల్బెండజోల్, ఒక ప్లాస్టిక్ కప్పు, బుట్టలో ఉన్నా యని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ అమృతా, పీహెచ్ఎన్ సత్యమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ వెంకట సుబ్బమ్మ, సూర్య నారాయణ, హెల్త్ అసి స్టెంట్ రాజశేఖర్, డాటాఎంట్రీ ఆపరేటర్ రాజేష్‌గౌడ్, ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినం

- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

**పెబ్బేరు :** భారత్ జోడో యాత్ర రథసారథి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అగ్ర నేత మెంబర్ ఆఫ్ పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సంద్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలంతా రా హుల్ గాంధీ వైపు చూస్తున్నారని అన్నారు. దేశ ప్రజల ఆశీస్సులతో భావి భారత ప్రధానిగా దేశ ప్రజలకు చిరస్మరణీయ సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారపకుల వెంకట్రాములు మాట్లాడుతూ దేశం, రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుంది అని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కారపాకల వెంకట్రాములు, కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్, కాంగ్రెస్‌సీనియర్ నాయకులు సురేందర్‌గౌడ్, నరేందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, ధూపం సర్వేష్, జయపాల్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, యుత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు సాయి గౌడ్, మండల వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, వల్లపరెడ్డి హేమంత్ రెడ్డి, రాజ గౌడ్, గంధం సునిలు, వినయ్, గంధం అంజి, పరశురాం, బాలచందర్, రాముడు , సాయి. ప్రసాద్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిద్దె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు :** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జయంతి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, మండల అధ్యక్షుడు పరమేష్, మహిళా అధ్యక్షులు విజయలక్ష్మి ,కాంగ్రెస్ నాయకులు చికెన్ వెంకటన్న ఈర్లదిన్నె శ్రీను , కార్యకర్తలు పాల్గొన్నారు.



**కొత్తకోట :** కొత్తకోట యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ముందుగా కొత్తకోట చౌరస్తా నుంచి భవాని మాత ఆలయం దగ్గరకు ర్యాలీగా వెళ్లి రాహుల్ గాంధీ పేరు మీద పూజలు నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్చి కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహబూబ్ నగర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి వర్గం నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.

## 'ప్రజావాణి'కి 290 దరఖాస్తులు : కలెక్టర్

**కందనూలు :** జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 290 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 290 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు ఫిర్యాదులను అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కున్నారు.ధరణికి సంబంధించిన ఫిర్యాదులను నేరుగా పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహదపడుతుందన్నారు.అర్జీదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచి ంచారు.ప్రజావాణిలో భూసంబంధిత ఫిర్యాదులు 250 రాగా, ఇతర వివిధ శాఖలకు సంబంధించినవి 40 ఫిర్యాదులు, మొత్తం కలిపి 290 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జిల్లా అధికారులు విధిగా తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని, పైఅధికారుల అనుమతి లేనిదే గైర్హాజరు కావొద్దని ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్ ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



## జేఈఈలో ర్యాంక్ సాధించడం పై విద్యార్థికి అభినందన



**తెలకపల్లి :** మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాల కు చెందిన విద్యార్థి జి కీర్తన ఎస్సీ కేటగిరీలో జేఈఈ అడ్వాన్సులో 1475 ర్యాంకు సాధించడం పై సోమవారం విద్యార్థి కీర్తనను పాఠశాల సలహాదారులు కే రఘురాంరెడ్డి ,ప్రిన్సిపల్ పల్స్ డి ప్రభాకర్, బాలు, ఉపాధ్యాయులు కార్తీక్ ,వాసు, పాష, నరేందర్ విష్ణు రాజు మహిళా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు వేగవంతం కావాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- కల్వకుర్తి



పెండింగ్ లో ఉన్న కల్వకుర్తి ఎతి పోతల పథకం పనులను వేగ వంతంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువలతో పాటు డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ సకాలంలో పూర్తి చేసి రైతుల పంట పొలాలలో సాగునీరు పారించాలని ఆయన సూచించారు. ఈ పథకానికి సంబంధించి అవసరమైన నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. డి 82 కాల్వలలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం చెంచుల రాస్తారోకో

నవతెలంగాణ - బల్మూరు



మండల కేంద్రం లోని చెంచు కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరి ంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి గోధల్ రోడ్డుకు వెళ్లే కొత్త చెంచు కాలనీలో ఎంతో కాలంగా తాగునీటి సమస్య ఉన్నప్పటికీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన ఖాళీ బిందెలతో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ విషయమై సంబంధిత గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శుల దృష్టికి తీసుకువెళ్లామని సంబంధిత మండల స్థాయి అధికారుల కూడా వివరించినప్పటికీ తాగునీటి సమస్య పరిష్కారం కావడంలేదని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి చర్యలు తీసుకోవాలని చెంచు ప్రజలు కోరారు.

## నేటి నుంచి విద్యార్థులకు అల్పాహారంగా రాగిజావ

నవతెలంగాణ- కందనూలు

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 20వ తేదీన నిర్వహించే తెలంగాణ విద్యా దినోత్సవం నుంచి నాగర్ కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహారంగా రాగిజావను అందించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రతీ రోజూ ప్రార్థనా సమయానికి ముందు విద్యార్థులకు 250 మిల్లీ లీటర్ల రాగిజావను అందించనున్నామని తెలిపారు.దీనివల్ల జిల్లాలో 825 ప్రభుత్వ పాఠశాలల్లోని 69 వేల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని డిఈవో తెలిపారు.ఈ నెల 20న నిర్వహించే తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లాలోని మన ఊరు.. మన బడి, మన బస్తీ.. మన బడి కింద సకల వసతులతో ఆధునికీకరించిన 65 ప్రభుత్వ పాఠశాలలను మంత్రులు, శాసనసభ్యులు ప్రారంభిస్తారని తెలిపారు.విద్యా దినోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో సాయంత్రం నాలుగు గంటలకు ఉత్తమ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్ఎంసి చైర్మన్ లను సన్మానం చేయనినట్లు ఆయన తెలిపారు.

## జవహార్ నవోదయ ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

నవ తెలంగాణ- బిజినేపల్లి.

వట్టెం జవహార్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశం కొరకు నిర్వహించే పరీక్షకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సోమవారం విద్యాలయం ఇన్చార్జి ప్రిన్సిపాల్ జానకి రాములు తెలిపారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 2012 మే నుంచి 2014 జూలై మధ్యలో జన్మించి ఉండాలని పేర్కొన్నారు. ఆన్లైన్లో ఆగస్టు 10 వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ఐదవ తరగతి చదువుతున్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని రెండవసారి ప్రవేశ పరీక్ష రాసిన వారికి అర్హత ఉండదని సూచించారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి : సీఐటీయూ



**కందనూలు :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,751 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ వారు కార్మికులకు వెంటనే పిఆర్సి అమలు చేయాలని కనీస వేతన 26,000 అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సూపర్ డెంట్ శ్రీనివాసులు గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ రాము కాసిం వెంకట్ రెడ్డి తిరుపతయ్య ఈ సుబ్ బాలస్వామి కృష్ణయ్య వెంకటయ్య అలివేలమ్మ దేవేంద్రమ్మ వెంకటమ్మ రామేశ్వరమ్మ పాల్గొన్నారు.

**తెలకపల్లి :** జీపీ ఉద్యోగులకు సిబ్బందికి నూతన పిఆర్సి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో జై భాస్కర్ కు తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం)సమ్మె నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు నూతన పిఆర్సి ప్రకారం జీవో నెంబర్ 60 అనుసరిస్తూ మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు వేతనం 15,600. 19,000. 26000.ఇస్తున్నారని మున్సిపాలిటీకి సమానంగా గ్రామపంచాయతీలో కూడా అదే స్థాయిలో గ్రామపంచాయతీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న వేతనంలో వ్యత్యాసం ఏమిటని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో జిపి కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎండి సైదులు ప్రధాన కార్యదర్శి లింగస్వామి. రాజు లక్ష్మయ్య శివ పరిసరాములు నాగులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులవృత్తుదారుల దరఖాస్తు స్వీకరణ తేదీ పొడగించాలి

**వంగూరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులవృత్తిదారుల దరఖాస్తు స్వీకరణ గడవు తేది నీ పొడగించాలని రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణయ్య ఆధ్వర్యంలో సోమవారం వంగూరు మండల తాహసిల్దార్ రాజు నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ వరకు గడవు ఉండడంతో ఇప్పటివరకు కొంత వృత్తిదారులు ఆదయ కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకోకపోవడం, మీసేవ తాసిల్దార్ కార్యాలయంలో వెబ్ సైట్ సమయానికి ఓపెన్ కాకపోవడంతో ఆదాయం కుల ధ్రువీకరణ పత్రాలు రాక నాన్న ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు ఏర్పడినాయని వారు అన్నారు. సుదీర ప్రాంతాలైన అన్నారం పోతారెడ్డిపల్లి జాజాల ఉల్పర మిట్టసదగోడు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది కావున, ఈ నెల 30 వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేనయ్య జంగయ్య కాశన్న బాలరాజు బలరాం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- ఇండ్ల స్థలాలకు భూములు చూపించాలి.
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, ప్రజా సంఘాల నాయకులు
- మండల కేంద్రంలల్లో ర్యాలీలు, తాహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల నాయకుల ధర్నాలు

నవ తెలంగాణ -వంగూరు

ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వంగూరు మండల కేంద్రంలో సోమవారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ వంగూరు మండలంలో వంగూరు కిష్టం పల్లి తండా దిండి చింతపల్లి కోనాపూర్ వెంకటాపూర్ ఉల్పర గ్రామాలలో ప్రభుత్వం సంవత్సరాల తరబడి ఇళ్లస్థలాలకు స్థలాన్ని సేకరించి పేదలకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ స్థలాలలో ప్రభుత్వ అవసరాల కోసం వాడుకుంటున్నారని నష్టం జరుగుతుందని తెలిపారు. వెంటనే ఈ గ్రామాలలో పేదలకు ఇండ్ల స్థలాలు చూపించాలని పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వంగూరు తాహసిల్దార్ రాజునాయక్‌కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బాలస్వామి, వికలాంగుల సంఘం జిల్లా కార్యదర్శి బాలీశ్వర్య, రైతు సంఘం మండల నాయకులు రాములు, రంగాపూర్ సర్పంచ్ చింత ఝాన్సీ ,రజక సంఘం జిల్లా నాయకులు కృష్ణయ్య,కేవీపీఎస్ జిల్లా నాయకులు జగన్ వెంకటయ్య సత్యనారాయణ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**పెంట్ల వెల్లి :** మండల కేంద్రంలో సోమవారం పేదలందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల



వంగూరులో..

ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెంట్లవెల్లి కొత్త బస్టాండ్ నుండి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం తహసిల్దార్ దామోదర్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ధర్నాలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు , సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, నాయకులు వసంత, చిట్టెమ్మ, శ్రీనివాసులు, కేవీపీఎస్ నాయకులు ప్రవీణ్, గోపాల్, దర్గా స్వామి, డి రవి, ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు తరుణ్, ప్రజలు పాల్గొన్నారు.

**కల్వకుర్తి :** ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కల్వకుర్తి తహసిల్దార్ రామ్ రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇటీవల పలు గ్రామాలలో పట్టణంలో సర్వే నిర్వహించామన్నారు.ఇప్పటికీ అనేకమందికి ఇళ్ల స్థలాలు గాని సొంత ఇండ్లు గాని లేవని అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఇప్పటికీ నిలబెట్టుకోలేదని మండిపడ్డారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు, సిద్దయ్య బాలయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**తెలకపల్లి :** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇండ్లు లేని పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ప్రజా సంఘాల సమ్మెలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కృష్ణయ్యకు వినతి పత్రం సమర్పించారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాసు లక్ష్మణ్ ,సీఐటీయూ జిల్లా నాయకులు



తెలకపల్లిలో..

ఎం విజయ గౌడ్, కేవీపీఎస్ జిల్లా నాయకులు జగదీష్ ప్రజాసంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

**తాడూర్ :** ఇండ్ల స్థలాలు ఉన్న పేదలకు ఇండ్లు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు బీసీ కులాలకు ఇచ్చే లక్ష రూపాయల రుణం జులై 10వ తేదీ వరకు పొడిగించాలి తాడూరు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం ఇంచార్జి తహసీల్దార్ కు పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న,నాయకులు బాలస్వామి లక్ష్మయ్య పెంటయ్య కురుమయ్య చంద్రయ్య రాములు నరసింహ పాల్గొన్నారు

**పెద్దకొత్తపల్లి :** పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఉద్యమాలు కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. గత మూడు రోజులుగా గ్రామంలో తిరిగి నిరుపేదలైన కుటుంబాల ఇండ్లకు వెళ్లి ఇండ్ల స్థలాలు లేని వారిని గుర్తించి, వారితో సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ నాయకులు దశరథం ఆధ్వర్యంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలైనా సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను, జరుపుకుంటూ ఉంది గాని పేదలైన నిరుపేదలకు ఎన్నికల ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిరుపేదలందరికీ ఇండ్లు ,ఇండ్ల స్థలాలు ,దళిత బంధు ,గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఉద్యమ పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వానికి ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు పి మదిలేటి ,సీఐటీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంద్రకంటి బాలస్వామి, చంద్రయ్య, నాయకులు సైదులు, ఈశ్వరయ్య, రాముడు, శంకర్ ,వంశీ , మల్లేష్ ,వెంకటేష్, భిక్షలయ్య , ఎల్లమ్మ, జ్యోతి ,మైసమ్మ, రవి, రాజేందర్, పాల్గొన్నారు.

**కోడేరు :** నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సింగయ్ పల్లి, మాచుపల్లి, రాజాపూర్, తదితర గ్రామాల ప్రజలు ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో పేర్కొన్న విధంగా అర్హులైన పేదలను గుర్తించి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ మల్లికార్జున రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. నరసింహ, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు, రైతు సంఘం మండల కార్యదర్శి ఎం. రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి మాలిక్, సిఐటియు నాయకులు ఈశ్వర్, డివైఎఫ్ఐ నాయకులు వి రవి, పిరవి, వ్యాకాస నాయకులు డి. శివయ్య ఏం బుచ్చన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజేష్, కే భగవంతు, ఎల్ల స్వామి, ఎం వెంకటయ్య ప్రజా సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

**అచ్చంపేట :** ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం అచ్చంపేట డిప్యూటీ తాసిల్దారుకు ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలనీ, బీసీ కులాలకు ఇచ్చే లక్ష రూపాయల రుణ తేదీని పొడిగించాలంటూ ధర్నా అనంతరం వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు ఎస్ మల్లేష్, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఏ నిర్మల, జ్యోతి, పార్వతమ్మ సైదులు లబ్దిదారులు అలివేల, సైదమ్మ , రజిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



పెంట్ల వెల్లిలో..



అచ్చంపేటలో..



కల్వకుర్తిలో..



కోడేరులో..



పెద్దకొత్తపల్లిలో..



కందనూలులో..

# ఘనంగా హరితహారం దినోత్సవం



కందనూలులో..

**కందనూలు :** తొమ్మిది సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం నాటిన హరితహరం మొక్కలు నేడు సంపద వనాలుగా మారాయని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల లో భాగంగా సోమవారం తెలంగాణ హరితొత్సవం కారక్రమన్ని నాగర్ కర్నూల్ జిల్లాలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గ్రామం అంజనీ రిజర్వాయర్ పక్కన 38 ఎకరాల్లో ఏర్పాటు చేసిన సంపద వనాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మెర సర్పంచ్ శ్రీదేవి, ఎంపిటిసి సైతం ,డిఆర్డి ఒ నర్సింగ్ రావు, సర్పంచ్ శ్రీదేవి, ఎంపిటిసి, అడిషనల్ డి.ఆర్.డిఎ రాజేశ్వరి, ఎఒ నటరాజ్, ఎంపిడిఓ కొటేశ్వర్, అధికారులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, మహిళలు,పాల్గొన్నారు.

**కందనూలు:** మొక్కల పెంపకంతోనే పర్యావరణం ఎంతో అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్పర్సన్ కల్పనా భాస్కర్ గౌడ్ అన్నారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో తెలంగాణ ఉత్సవాల్లో



భాగంగా సోమవారము హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ చైర్మన్ బాబురావు కమిషనర్ జయంత్ కుమార్ రెడ్డి కౌన్సిలర్ కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భాస్కర్ గౌడ్ వైస్ చైర్మన్ బాబురావు కమిషనర్ జయంత్ కుమార్ రెడ్డి కౌన్సిలర్ కాజాఖాన్ శ్రీనివాసులు విజయమ్మ పద్మమ్మ జ్యోతి కోఆప్షన్ సభ్యులు లలితా ప్రధాన ఉపాధ్యాయులు కురుమయ్య మున్సిపల్ మేనేజర్ యాదయ్య సానిటరీ ఇన్స్పెక్టర్ మురళి హెల్త్ అసిస్టెంట్ గణేష్ సిబ్బంది పెంటయ్య పాండురంగయ్య రాములు తదితరులు పాల్గొన్నారు

**కల్వకుర్తి టౌన్ :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పట్టణంలో సోమవారం హరితహారం దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైర్మన్ సత్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహిద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**తెలకపల్లి :** పచ్చదనంతో పల్లెలు వెల్లి విరియాలని నాగర్ కర్నూల్ జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, డి ఆర్ డి ఓ నర్సింగరావు అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరిలు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హరిత దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని రాకొండ గౌరెడ్డిపల్లి మండలంలోని అన్ని గ్రామాలలోని హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ ఈ కార్యక్రమంలో డీపీఓ కృష్ణ డిఆర్డిఓ నర్సింగరావు అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి, ఎంపీడీవో జై భాస్కర్, ఎంపీ ఓ వెంకట్,



కల్వకుర్తిలో..

వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, ఏపీయమ్ నిరంజన్. ఏపీఓ మల్లేష్, పంచాయతీ కార్యదర్శులు రాకొండ సర్పంచ్ స్రవంతి నరేందర్ గౌడ్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, గ్రామ సంఘం అధ్యక్షురాలు తిరుపతమ్మ అరుంధతి. వివో ఏ. దశరథం. యాదగిరి గౌడ్ శివాజీ , కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు.


**తిమ్మాజిపేట :** మండల కేంద్రం తిమ్మాజి పేటలో సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి మొక్కల సమీపంలో ముగ్గులు వేసి ఉత్సాహంగా హరితోత్సవం కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు, జోగు ప్రదీప్ ఎంపీడీవో కరుణశ్రీ ఎంపీటీసీ సభ్యులు లీలావతి మార్కెట్ డైరెక్టర్లు కవిత నాయకులు చింత కింది లింగం సైఫ్ రమాకాంత్ ఎంపీడీవో కరుణశ్రీ ఐకెపి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి :** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని దేశ ప్రజలందరూ బావి ప్రధానమంత్రిగా చూస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, అప్సర్ యూసఫ్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, రాహుల్, నాని యాదవ్, ఆంజనేయులు, మల్లెపల్లి జగన్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

**బిజినపల్లి :** మండల కేంద్రంలోని నేతాజీ యూత్ క్లబ్ పవన్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిద్దె రాములు ఆధ్వర్యంలో సోమవారం ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో



ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు పర్వతాలు, ఎంపిటిసి బాల పేరు, బాలరాజు, రాజవర్ధన్ రెడ్డి, వాల్యా నాయక్, పాష, వెంకటేష్ గౌడ్, గంగనమోని కురుమయ్య, స్టార్ రాజు, పెంటయ్య గౌడ్, రామకృష్ణ, కృష్ణ, ఎద్దుల శ్రీకాంత్, మిద్దె సూరి, కురుమయ్య, మంగి సుధాకర్, అంజాద్ అలీయోద్దీన్ అబ్దుల్, రహీం, పాల్గొన్నారు.

**కందనూలు :** ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోడిదల రాము మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నిరంజన్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, యువజన కాంగ్రెస్ తాలూకా ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్, నాయకులు శివప్రసాద్ ,జయ కృష్ణ ,పరశురాం, పురుషోత్తం గౌడ్ రాము, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

**బిజినపల్లి :** మండల కేంద్రంలోని నేతాజీ యూత్ క్లబ్ పవన్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిద్దె రాములు ఆధ్వర్యంలో సోమవారం ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుక లను ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో ఐఎన్టియుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు పర్వతాలు, ఎంపిటిసి బాలపేరు, బాలరాజు, రాజవర్ధన్ రెడ్డి, వాల్యా నాయక్, పాష, వెంకటేష్ గౌడ్, గంగనమోని కురుమయ్య, స్టార్ రాజు, పెంటయ్య గౌడ్, రామకృష్ణ, కృష్ణ, ఎద్దుల శ్రీకాంత్, మిద్దె సూరి, కురుమయ్య, మంగి సుధాకర్, అంజాద్ అలీయోద్దీన్ అబ్దుల్, రహీం, పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల పంపిణీ జీవోను పునరుద్ధరించాలి

నవతెలంగాణ - కందనూలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తున్నామంటూ పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ చేసే జీవోను రద్దు చేసిందని వెంటనే పునరుద్ధరించాలని నిరుపేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం ప్రజా సమస్యలపై ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో గాంధీ పార్క్ నుండి ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఎక్కువమంది చిన్నచిన్న ఇండ్లలో ఉంటున్నారని పెళ్లయిన కుటుంబాలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి ఉన్నదని అన్నారు నియోజకవర్గ కేంద్రాలలో కొన్ని గ్రామాలలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించిన పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ఇండ్ల స్థలాల పంపిణీ జీవోను రద్దు చేసిందని దానిని వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు జిల్లాలో ప్రభుత్వం కొన్ని గ్రామాలలో ఇండ్ల పట్టాలి ఇచ్చి మళ్లీ తీసుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలో వందల ఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉన్నదని ఆ భూములలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు గృహలక్ష్మి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు అశోక్ నవీన్ శివకుమార్ సుభాష్ ,కుర్మయ్య, మహేష్, నాగరాజు, శివరాం చంద్రయ్య నాగరాజు ,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి



నవతెలంగాణ- కందనూలు

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల స్థానాల్లో పని సర్దుబాటు పేరిట చేపడుతున్న డిప్యుటేషన్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్ శర్మ డిమాండ్ చేశారు.గత ఏడున్నరేళ్లగా పదోన్నతులు లేక, నాలుగున్నరేళ్లగా బదిలీలు చేపట్టక పోవడం వలన పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని ముఖ్యంగా హైస్కూళ్లలో సబ్జెక్టు టీచర్లు లేకపోవడం వలన పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పదోన్నతులు బదిలీల ప్రక్రియ ప్రారంభించినా వివిధ కోర్టు కేసుల కారణాలతో నిలిచి పోయిందని, అందుకు ప్రత్యామ్నాయంగా ఉపాధ్యాయుల పని సర్దుబాటు చేపడుతున్నారని అయితే గత సంవత్సరం ఇలాగే సర్దుబాటు చేసినప్పటికీ చాలా అసంబద్ధంగా చేపట్టారని తెలిపారు.తిరిగి సర్దుబాటు చేపడుతున్నందున పారదర్శకంగా శాస్త్రీయ పద్దతిలో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా టీచర్లను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్ కి, డిఇవో కి మెమోరాండం సమర్పించారు.డిఇవో ని కలిసిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, జిల్లా కార్యదర్శులు ఎం.శ్రీనివాస్, కె.శంకర్, ఆర్.లక్ష్మణ్, గోపి తదితరులున్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్ లో రక్తదాన శిబిరం

నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నాగర్కర్నూల్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఎస్పి కే మనోహర్ రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది , ఈ కార్యక్రమంలో ఎ డిఎల్ ఎస్ పి సి హెచ్ రామేశ్వర్ , ఏ ఆర్ ఎ డి డి ఎల్ ఎస్పీ భరత్ , నాగర్ కర్నూల్ సర్కిల్ సిఐలు మరియు ఎస్ఐలు వీరితో పాటు దాదాపుగా 60 మంది పోలీస్ సిబ్బందితో పాటు బ్లడ్ డొనేటర్స్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4 మంగళవారం 20 జూన్ 2023

## బాలల హక్కుల పరిరక్షణ వేదిక సమావేశం



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని సోమవారం టీఎన్జీవో భవనంలో"జిల్లా స్థాయి బాలల హక్కుల పరిరక్షణ వేదిక" సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎం వీ స్టేట్ కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్ పాల్గొని జిల్లాలో విద్యార్థుల న్యూ ఎన్రోల్మెంట్, జిల్లాలో కాలిగా ఉన్న ఉపాధ్యా యుల పోస్టుల నియామకం ,విద్యార్థుల కు రవాణా సౌకర్యం,10వ తరగతిలో ఉత్తీర్ణత, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, బాల్యవివహాలపై,జిల్లా బాలలహక్కుల పరిరక్షణ వేదిక సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో జిల్లా సీఎల్ ఓ కన్వీనర్ బీఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు నాగర్దొడ్డి వెంకట్రాములు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులందరికి నాణ్యమైన విద్య అందా లంటే వెంటనే ఉపాధ్యాయుల నియామకం జరగాలని,విద్య హక్కు చట్టం ప్రకారం పిల్లల తరగతికి తగ్గ సామర్థ్యాన్ని పొందాలన్నారు. రిటైర్డ్ ఎం ఈఓ స్వామి మాట్లాడుతూ గ్రామలలో సర్పంచ్, సీ ఆర్ పీ ఎఫ్ సభ్యులు, నిత్యం పాఠశాలలను సందరిసిస్తూ, పిల్లల విషయాలు అడిగి తెలుసుకుని, వారి హక్కులను కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, జిల్లా కన్వీనర్ నాగర్దొడ్డి వెంకట్రాములు,రీటైర్డ్ రాష్ట్ర కో కన్వీనర్ ఆంజనేయులు,జిల్లా కన్వీనర్ తిప్పన్న,కో కన్వీనర్ గౌని ంటి వీరేశ్,నాగేష్ స్టేట్ సభ్యుడు ప్రతినిధులు సాయికుమార్,హనిమిరెడ్డి, నాగపుల్లయ్య,వివిధ మండలాల కన్వీనర్లు,కో కన్వీనర్లు పాల్గొన్నారు.

## కూలీలకు భరోసా కల్పించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మదా



మల్దకల్ : ఉపాధి హామీ కూలీలకు భరోసా కల్పించాలి ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మదా కోరారు. సోమవారం మండలంలోని పెద్దపల్లిలో ఉపాధి హామీ కూలీలతో ఐద్వా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఉపాధి పనిదినాలను 200 రోజులకు పెంచాలన్నారు. ఉపాధి హామీని పట్టణాల్లో కూడా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని అన్నారు. పెద్దపల్లి గ్రామం దగ్గర ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించి , రోజువారి కనీస కూలి రూ. 600లు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కూలీలు ఐక్యంగా పోరాడి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కిషోర్, రంగస్వామి , అనంతమ్మ , లక్ష్మి , తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు డబుల్ బెడ్రూం ఇవ్వాలి



నారాయణపేట టౌన్ : ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో దామరగిద్ద మండల కేంద్రంలో సోమవారం ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇప్పటివరకు నారాయణపేట జిల్లాలో ఎవరికీ డబల్ బెడ్రూం, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్రూం మంజూరు చేయాలని కోరారు. 23న తాహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోషి,రాజు ,వెంకటప్ప, బాలప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనలో నాయకులు

గట్టు : కేటి దొడ్డి మండలం ఇర్కిచెడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్య క్రమంలో గట్టు జెడ్పీటీసీ బస్సు శ్యామల హను మంత నాయుడు వీరితో పాటు గట్టు మండల సర్పం చుల సంఘం అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు కౌన్సిలర్లు కోటేష్, మురళి, గ్రామపెద్దలు, వాల్మీకి నాయకులు, నందిన్నె నాగేష్, రాం బాబు, చిన్న నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాల పంపిణీ




మల్దకల్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం రమేష్ లింగం మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలను వినియోగించుకుని సబ్జెక్టులపై మంచి అవగాహన పెంపొందించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యార్థు లను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్ నర్సిములు గోవర్ధన్ శెట్టి భాగ్యలక్ష్మి శ్రీనాథ్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



మల్దకల్ : మండలంలోని నాగర్ దొడ్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ తిమ్మప్ప అన్న కుమారుడు చంద్ర ఈరోజు ఉదయం మృతి చెందారు . ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంబడి జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ రాజారెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న , రైతు బంధు మండలం సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటన్న, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సవారన్న , బీఆర్ఎస్ నాయకులు నరసింహారెడ్డి ఆంజనేయులు, మధు నాయకి, కురుమన్న శేఖర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి : ఎస్పీ



నారాయణపేట టౌన్ : స్థానిక ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 7 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. ఫ్యామిలీ గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే శనివారం సర్కిల్ ఆఫీస్ కౌన్సిలింగ్ సెంటర్లలో కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# పక్కాగా సర్వే నిర్వహించాలి : కలెక్టర్





నారాయణపేట టౌన్ : ఇంటింటీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం నారాయణపేట పట్టణంలోని 15వ వార్డులో ఓటరు జాబితా ఇంటింటీ సర్వేను కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. జాబితాలోని వివరాల ప్రకారం ఇంటి నెంబరు, కుటుంబ సభ్యుల వివరాలను అడిగితెలుసుకున్నారు. జాబితాలో ఓటరుగా నమోదైన ఓటరు మరోచోటకు బదిలైన, మరణించిన వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని బీఎల్ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాంచందర్, తాహసీల్దార్ దానయ్య, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

మరికల్ : ఇంటింటీ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిథల్ అన్నారు. అనంతరం ఓటరు జాబితా ఇంటింటీ సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి హమ్యూనిట్ ను పరీక్షించలన్నారు అదనపు కలెక్టర్ వెంబడి తాహసీల్దార్ రామకోటి, ఉప తాహసీల్దార్ శ్రీనివాస్ , ఆర్ ఐ సుధాకర్ రెడ్డి ,వీఆర్ఏలు , బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 12రకాల నిత్యావసర సరుకులు అందించాలి

- పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కాశీనాథ్



నారాయణపేట టౌన్ : రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు, 10 కిలోల సన్న బియ్యం ఉచితంగా అందించాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కె. కాశీనాథ్ , పీఓడబ్లు రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. సోమవారం పీఓడబ్ల్యు,పీవై ఎల్ రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా పౌరసరఫరాల శాఖ జిల్లా కార్యాలయం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శారద, సౌజన్య, పీవైఎల్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఈశ్వర్,ప్రతాప్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు ఇవ్వడంతో ప్రజలకు సర్దుబాటు అయ్యేదని పేర్కొన్నారు. రేషన్ షాపుల ద్వారా మంచినూనె, కందిపప్పు, ఉప్పు, కారం, పసుపు, పల్లీలు, పంచదార, టీ పొడి, గోధుమలు, చింతపండు, సబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు చౌక దుకాణాలలో కేంద్రం ఇచ్చే 5 కేజీల బియ్యంతో పాటు రాష్ట్ర కూడా 5 కేజీలు మొత్తం ప్రతి ఒక్కరికి 10 కేజీల నాణ్యమైన సన్న బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. రద్దు చేసిన వేల రేషన్ కార్డులను పునరుద్ధరణ చేయాలన్నారు. వంటగ్యాస్ ను సగం సబ్సిడీతో రూ. 500లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు, జిల్లా ఉపాధ్యక్షురాలు సావిత్రమ్మ,లక్ష్మి, నాయకులు సునీత,మంజుల,సిద్దు ఉపాధ్యక్షులు, బాలు సహాయ కార్యదర్శి, సభ్యులు ఇస్మాయిల్, రాము, హన్మంతు మల్లేష్ , బోయారవి, చుక్క,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

- ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి



ఊట్కూర్‌లో..

ఊట్కూర్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఊట్కూర్ లోని జూనియర్ కళాశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అలాగే మండలంలోని ఓబ్లా పూర్ గ్రామంలో హరిత ఉత్సవాల్లో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామ పెద్దలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణరెడ్డి , ఊట్కూర్ సూర్య ప్రకాశ్ రెడ్డి , వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ మండల నాయకులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ :దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని మంతోనిపల్లిలో జెడ్పీ కో ఆప్షన్ నెంబర్ వహీద్ , ఎంపీటీసీ సుధీర్ కుమార్ , సర్పంచ్ శాంతమ్మ వెంకటస్వామి , ఉప సర్పంచ్ చెన్న య్య , మండలయూత్ ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహులు , గ్రామాధ్యక్షుడు ఆంజనేయులు , సి రాజు,ఏ అంజనేయులు అనంతయ్య , ఎస్ రాములు తదితరులు పాల్గొన్నారు.

నర్వ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డాక్టర్ కేశవ్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జయరాములు, వైస్ ఎంపీపీ వీణావతి ,సర్పంచ్ సంధ్య పాల్గొని మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ కుమార్, ఎంపీ ఓ వేణుగోపాల్ రెడ్డి,ఆస్పత్రి సిబ్బంది, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అలంపూర్ : ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, మనం మొక్కలను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ అన్నారు.అలంపూర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(హెచ్), న్యూ ప్లాట్స్ 9వ వార్డు, ఇమాంపూర్ నందు మున్సిపల్ కమిషనర్ నిత్యానంద ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచడం అవసరమని, చెట్లు మానవాళి యొక్క మనుగడకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అశోక్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్స్ ఇంతియాజ్ అలీ, సరోజమ్మ, సుదర్శన్‌గౌడ్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సాయి ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండలంలోని బల్గేర గ్రామ ఫారెస్ట్‌లో 11000 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు, గ్రామ సర్పంచ్ బాసు హనుమంతు నాయుడు, చమన్ ఖాన్ దొడ్డి సర్పంచ్ గోవిందమ్మ, ఎంపీటీసీ రూపావతి కిష్టప్ప, ఎంపీడీవో చెన్నయ్య, ఫారెస్ట్ ఆఫీసర్ రాఘవేంద్ర, ఏపీవో ప్రసాద్,పంచాయతీ సెక్రెటరీలు సురేష్, అంజి, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.




అలంపూర్‌లో..

మల్దకల్ : మండల కేంద్రంలో తెలంగాణ హరితోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ రాజారెడ్డి పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డివైస్ ఎంపీపీ వీరన్న మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న ఆలయ చైర్మన్ ప్రహల్లాద రావు సర్పంచ్ యాకోబు, ఎంపీటీసీ జయము నరసింహులు , ఎంపీడీవో కృష్ణయ్య , ఏపీవో స్వామి, బీఆర్ఎస్ నాయకులు నాయక్ , మధు,నారాయణ, వీవో సత్య చంద్ర రెడ్డి, పరశురాముడు, ప్రభాకర్, వార్డ్ మెంబర్లు నరసింహులు , కిష్టన్న , వీరన్న , భద్రి , తిమ్మప్ప , నరేష్ , గం గన్న, గోవిందు, పంచాయితీ సెక్రెటరీ మాబి టీ ఎల్ అనూష, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవ కార్యక్రమం గ్రామ పంచాయతీల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో సైతం కూడా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండలాల్లోని మండల శాఖ అధికారులు హరితోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , అధికారులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



ధన్వాడలో..



గట్టులో..



మల్దకల్‌లో..



నర్వలో..



ఉండవల్లిలో..

## నేటి నుంచి విద్యార్థులకు రాగిజావ

నర్వ : ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం మంగళవారం నుంచి రాగిజావా అందించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్ తెలిపారు.సోమవారం నర్వ ఎమ్మార్సీ కార్యాలయంలో మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎమ్మార్సీ సిబ్బంది రాగిపిండి, బెల్లం ప్యాకెట్లను మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. పిల్లల్లో రోగనిరోధక శక్తిని,జ్ఞాపక శక్తిని పెంచే రాగిజావ పంపిణీ చేయటం పట్ల నర్వ హెచ్. ఎం.మల్లేష్ హర్షం వ్యక్తం చేశారు.ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఈ అవాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు రోజా, నర్సిములు, కల్వాల్ ఉపాధ్యాయులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

నర్వ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఉదయం 10 గంటలకు ఎంపీపీ కే జయరాములు శెట్టి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రమేష్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీ టీసీలు, ఆయా శాఖల అధికారులు విధిగా పాల్గొనాలని కోరారు.

## దరఖాస్తు గడువు పొడిగించాలి

నారాయణపేట టౌన్ : బీసీ కులాలలో కొందరికి కుల వృత్తుల వారికి దరఖాస్తులు సమర్పించే తేదీ పొడిగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేతి వృత్తిదారుల రుణాల తేది ఈనెల 20తో ముగుస్తుండటంతో లబ్ధిదారులకు ఆన్లైన్ కులం, ఆదాయం సర్టిఫికెట్ సర్వర్ రాక పోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు తేదీని ఈ నెల 30 వరకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామకృష్ణ, నర్సిములు, రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు రాములు,చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ : బీసీ కులాల వారికి వృత్తుల ఆధునికరణకు పనిముట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న లక్ష ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు సోమవారం ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో వివిధ వృత్తులకు సంబంధించిన లక్షలాదిమంది నిరుపేదలు ఉన్నారని, వారందరికీ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం ఇచ్చిన జూన్ 20వ తేదీ ముగుస్తుండడంతో లక్ష రూపాయల ఆర్థిక సాయం పొన్నెందుకు అవకాశం కోల్పోతామని ఆవేదన చెందుతున్నారని అన్నారు. తాహసీల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయపత్రాలు తీసుకోవడానికి వెళ్లిన లబ్ధిదారులకు సర్వర్ పనిచేయక సకాలంలో కులం, ఆదాయం పత్రాలు అందడంలేదని తెలిపారు. దీంతో మీ సేవలో వద్ద తాహసీల్దార్ కార్యాలయాల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారని, విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు సకాలంలో సర్టిఫికెట్లు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రుణాల కోసం దరఖాస్తు గడువును జూన్ చివరివరకు పెంచాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నారాయణపేటటౌన్ :రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం జరగబోయే విద్యా దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్‌లో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు కరపత్రాలను పంపిణీ చేశారు. వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతిగా శివరాములు 10వ. ద్వితీయ బహుమతి భారతి 8వ తరగతి, డ్రాయింగ్ పోటీలో ప్రథమ బహుమతి రుత్విక 8వ.తరగతి, ద్వితీయ బహుమతి శిరీష 7వ. తరగతి విద్యార్థి ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిజీ కనకప్ప కే. సత్యనారాయణ శోభారాణి విజయ్ కుమార్ మధుసూదన్ రావు భాను ప్రకాష్, శిరీష, లక్ష్మణ్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల పరిశీలన

ధరూర్ : ఈవీఎం లు , వీవీ ప్యాడ్స్ ఫస్ట్ లెవెల్ తనిఖీ చేసి పూర్తి స్థాయిలో పెట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని ఈ.వీ.ఎం. పాత గోదాంను కలెక్టర్ పరిశీలించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈవీ ఎం లు , వీవీ ప్యాడ్స్ ఫస్ట్ లెవెల్ ( ఎఫ్ఐసీ)భౌతిక పరిశీలన చేసే ప్రక్రియను పరిశీలించారు. ఈసీ ఎల్ హైదరాబాద్ నుంచి వచ్చిన 9 మంది బృందం చే మొదటి స్థాయి భౌతిక పరిశీలన చేసి ఎనిమిది రోజులు లలో పూర్తి చెయ్యాలని ఆదేశించారు. బ్యాలెట్ యూనిట్లు 1070 , కంట్రోల్ యూనిట్లు 837 , వీవీ ప్యాడ్స్ 903 లను పూర్తి స్థాయి లో పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాములు , సూపరింటెండెంట్ వరలక్ష్మి, నరేష్, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

- ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
- అచ్చంపేట సబ్ డివిజన్ షీటీం సభ్యులు వెంకట్ నాయక్

నవ తెలంగాణ అచ్చంపేట రూరల్

మహిళలపై జరుగుతున్న నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అచ్చంపేట సబ్ డివిజన్ షీటీం సభ్యులు వెంకట్ నాయక్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ మనోహర్ సార్, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్‌ల ఆదేశాల మేరకు అచ్చంపేట పట్టణం లో ఆక్స్ ఫోర్డ్ స్కూల్ లో సోమవారం విద్యార్థులకు షీటీంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, విద్యార్థుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రస్తుత సమాజంలో నిత్యం ఎక్కడో ఒక చోట ఆన్లైన్ మోసాలకు అమాయక ప్రజలు గురవుతున్నారని , అందుకు విద్యార్థులు చైతన్యవంతులు కావాలని సూచించారు. ముఖ్యంగా బ్యాంక్ ఆన్లైన్ మోసాలు జరుగుతున్నాయని చెప్పారు. ఎవరికి ఓటిపిగానీ, బ్యాంక్ వివరాలను గానీ ఏటిఎం సీక్రెట్ నెంబర్ వంటివి చెప్పవద్దని, రహస్య సమాచారాన్ని బహిర్గతం చేసుకుంటే పూర్తిగా మోసపోతారని తమ ఖాతాలో ఉన్న డబ్బులు వెళ్లిపోతాయని అందుకు జాగ్రత్తగా ఉండాలని వివరించారు. ఏవరైనా సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తే వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలన్నారు. అందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930కు డయల్ చేయాలని తెలిపారు. మహిళలపై జరుగుతున్న నేరాల గురించి చైతన్యం కావాలన్నారు. విద్యార్థులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 100, 181. నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి నిర్మూలనకు కృషి చేయాలన్నారు, మద్యపానం ఆరోగ్యానికి హానికరమని అందుకు దూరంగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక నిర్మూలన, కమ్యూ నిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణ, వంటి వాటి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈ శేఖర్, అధ్యాపక బృందం, షీటీం సభ్యులు వెంకట్ నాయక్, పాండు తదితరులు పాల్గొన్నారు.




# వంద పడకల ఆసుపత్రిలో వైద్య సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించాలి

- డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేటలో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని వైద్య సేవలకు అవసరమయ్యే పూర్తి సామాగ్రిని అందుబాటులోకి తెచ్చి నల్లమల్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిసిసి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం నాడు అచ్చంపేట పట్టణంలో ఈమధ్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుచే నూతనంగా ప్రారంభత్సవం చేసిన వంద పడకల ఆసుపత్రిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి అక్కడి వైద్యులను చికిత్సకొచ్చిన వారి నుండి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే 2013లో 100 పడకల ఆసుపత్రికి గాను వైద్య ఆరోగ్య శాఖకు ప్రతిపాదనలు పంపగా 2014లో హాస్పిటల్ మంజూరి కావడం జరిగిందని అన్నారు. 2016లో ఆసుపత్రి నిర్మాణం పనులు మొదలుపెట్టి 2019 లో పూర్తి నిర్మాణం చేసుకొని ప్రారంభం చేయకుండా వైద్యశాఖ అధికారులు స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కాలయాపన చేస్తూ వచ్చారని అన్నారు. రాజకీయ లబ్ధి పొందేందుకు ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పర్యటన సందర్భంగా పూర్తిస్థాయిలో వసతులు మరియు వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది నియామకం కాకున్నా కల్వకుర్తి నుండి పారామెడికల్ సిబ్బందిని తీసుకువచ్చి హడావిడిగా ప్రారంభించి గొప్పలకు పోయారన్నారు. హాస్పిటల్ ప్రారంభమైన నాటి నుండి ఆసుపత్రిలో సరైన వైద్య పరికరాలు వసతులు వైద్య సిబ్బందిని అలాగే పారామెడికల్ స్టాప్ ను నియమించడంలో అటు అధికారులు ఇటు స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పూర్తిగా వైఫల్యం చెందారని ఎద్దేవా చేశారు. ఐసీయూలో ఆక్సిజన్, గుండె వ్యాధిని నిర్ధారించే ఈసీజీ, ల్యాబ్ టెక్నీషియన్ లేరని, పాత పరికరాలను తీసుకొచ్చి నూతన ఆసుపత్రిలో తూతూ మంత్రంగా వైద్యం చేసస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. నూతనంగా నిర్మించి ప్రారంభోత్సవం అయి పట్టుమని పది రోజులు కాకున్నా అప్పుడే ఆసుపత్రికి ఉన్న తలుపులు కిటికీలు ఊడిపోతున్నాయని, అరకుర వసతులతో, పూర్తిస్థాయిలో వైద్యులను నియామకం చేయకుండా నల్లమల్ల ప్రజల ఆరోగ్యం పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏ పాటితో అర్థం అవుతుందనీ అన్నారు. ఇప్పటికైనా వైద్య విధాన పరిషత్ మరియు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని ఈ 100 పడకల ఆసుపత్రి లో ఉండవలసినటువంటి అన్ని రకాల సదుపాయాలు సమకూర్చాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని, లేనియెడల కాంగ్రెస్ పార్టీ తరఫున, ప్రజల తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రఘురాం , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి,కౌన్సిలర్ గౌరీ శంకర్, కాంగ్రెస్ సీనియర్ నేత తెలంగాణ ఉద్యమ నాయకుడు అడ్వకేట్ గంగాపురం రాజేందర్ , మాజీ ఎంపీపీ రామనాథం, నరస యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు, యుగంధర్ గౌడ్, ముత్యాలు ఇంకా తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# జీవో 68 ప్రకారం వేతనాలు చెల్లించాలి

- ఎస్ఎస్ సి ఏజెన్సీని రద్దు చేయాలి
- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్
- రెండు నెలల జీతాలు తక్షణమే చెల్లించాలి.
- నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రఘుకి ఏఐటియూసి నాయకులు వినతి.



నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు జీవో నెంబర్ 68 ప్రకారం వేతనాలు చెల్లించకుండా గత ఐదు సంవత్సరాలుగా అక్రమాలకు పాల్పడుతున్న ఎస్ఎస్ సి ఏజెన్సీని రద్దుచేసి బ్లాక్లిస్టులో పెట్టాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు.సోమవారం ఎస్ఎస్సి ఏజెన్సీ అక్రమాలపై విచారణ జరపాలని, ఆస్పత్రి కార్మికుల రెండు నెలల వేతనాలను తక్షణమే చెల్లించాలని కోరుతూ ఏఐటీయూసీ ప్రతినిధి బృందం నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రఘుకి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. .ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:- 2017 సంవత్సరంలో అప్పటి ఆస్పత్రి పడకల సామర్థ్యాన్ని కనుగుణంగా శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీవో 68 ప్రకారం,కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు చెల్లిస్తామని టెండర్ దక్కించుకున్న ఎస్ఎస్సి ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాల చెల్లింపుల్లో భారీ అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. జీవో నెంబర్ 68 అనుసరించి టెండర్ గైడ్లైన్స్ ప్రకారం ఒక్క కార్మికునికి 9600 రూపాయలు చెల్లించాలని కానీ కాంట్రాక్టర్ కేవలం 7600 రూపాయలు చెల్లిస్తున్నారని.పిఎఫ్ ,ఈఎస్ఐ లో కార్మికుని వాటా 12 శాతం కాంట్రాక్టర్ వాట 13 శాతం చెల్లించాలని కానీ రెండు వాటాలు కార్మికుల వేతనాల నిధి నుండే రెండు వాటాలు కార్మికులకు చెల్లించినట్లు చూయిస్తున్నారని వాపోయారు. అయితే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒక సారి పాయింట్లు పెంచుతూ సరిచేస్తూ అమలు చేయాలని కార్మిక శాఖ ఆదేశాలు జారి చేస్తుందని దీని ప్రకారం కార్మికులకు దాదాపు 11 వేల 600 రూపాయలకు పైగా కార్మికులకు వేతనాలు చెల్లించాల్సి ఉందని అన్నారు. వీటిని ఏ ఒక్కటి అమలు చేయకుండా 2017 నుండి ఇప్పటివరకు దాదాపు ఐదు సంవత్సరాలు ఎస్ఎస్సి ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికుల వేతన నిధులను అక్రమంగా నొక్కేశారని మండిపడ్డారు. ఆస్పత్రి నిర్వహణ టెండర్లు మూడు సంవత్సరాల కాల పరిమితి ఉంటుందని కరోనా విపత్తు కారణంగా ప్రభుత్వం ఏడాదిన్నర పాటు పాత గుత్తేదారులకే పొడిగించిందన్నారు. కానీ నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి టెండర్స్ కోర్టులు ఉండడం చేత ఇప్పటికీ పాత గుత్తదారులే కొనసాగుతున్నారని అన్నారు. దీనితో కార్మికులు అని భారంతో పాటు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారుదీనితో కార్మికులు అని భారంతో పాటు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలుగా అనేక అక్రమాలకు పాల్పడుతున్న ఎస్ఎస్సి ఏజెన్సీ వారే నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి టెండర్లను ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఎంపిక చేసిన విషయంపై కోర్టులో కేసులు వెయ్యడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. కనక ఎస్ఎస్సి ఏజెన్సీ ఆగడాలపై అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. రెండు నెలలుగా కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని దీనితో కార్మికుల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే పెండింగ్ వేతనాలు అందించాలని డిమాండ్ చేశారురెండు నెలలుగా కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని దీనితో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే పెండింగ్ వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ.మధు గౌడ్, రాజేష్, కిరణ్ లతో పాటు ఆస్పత్రి కార్మికులు పాల్గొన్నారు.

## పేదలకు వైద్య సేవలు అందించేందుకు ట్రస్టు సేవలు.

- నాగం దినకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శశిధర్ రెడ్డి



నవతెలంగాణ - కందనూలు

సుమారు 45 సంవత్సరాలుగా నియోజకవర్గంలోని ఎందరో పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించిన నాగం జనార్ధన్ రెడ్డి ఆశీస్సులతో ఏర్పాటుచేసిన నాగం దినాకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించే శిబిరాన్ని ప్రతినెల ప్రజా నర్సింగ్ హోమ్ లో ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్టు సభ్యులు నాగం శశిధర్ రెడ్డి తెలిపారు సోమవారం ప్రజా నర్సింగ్ హోమ్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో ప్రాణాలను కాపాడిన నాగం జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ట్రస్టును నిర్వహించి పేదలకు ఉచిత వైద్య పరీక్షలతో పాటు అతి తక్కువ ధరలకు మిగిలిన సేవలు అందించనున్నట్లు తెలిపారు. ప్రతి నెల నిర్వహించి వైద్య శిబిరానికి హైదరాబాదు నుండి ప్రముఖ వైద్యులు రానున్నారని తెలిపారు మోకాలి నొప్పులు సంతానా లేమి కిడ్నీ వ్యాధులతో బాధపడేవారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మీరా నాగం. హేమ శిరీష రెడ్డి. డాక్టర్ ఉదయ్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి లతోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి తోపాటు వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి మార్చాలి

నవతెలంగాణ - కందనూలు

డి సిఓ, ఆర్‌సిఓ ఆఫీసులను నాగర్ కర్నూల్ నూతన కలెక్టరేట్లోకి మార్చాలని బిఎస్ఎఫ్ డిమాండ్ చేశారు సోమవారం ప్రజావాణిలోనాగర్ కర్నూల్ అదనపు కలెక్టరుకు బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే .రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలను షాద్నగర్ లో ఉన్నటువంటి మహిళా గురుకుల డిగ్రీ హాస్టలును నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి మార్చాలన్నారు. కాబట్టి షాద్నగర్లో ఉన్నటువంటి మహిళా డిగ్రీ గురుకుల కళాశాల హాస్టల్ను నాగర్కర్నూల్ జిల్లా కేంద్రానికి మారిస్తే నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి నలుమూలల నుంచి వచ్చే అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, మరియు నాగర్కర్నూల్ పరిసర ప్రాంతానికి దగ్గరగా ఉన్నటువంటి వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది .కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరియు ప్రజా ప్రతినిధులుఆలోచించి నాగర్ కర్నూలు జిల్లా కేంద్రానికి మారిస్తే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఆర్.సి.ఓ. ఆఫీస్‌ను మరియు డిసిఓ. ఆఫీసులను నాగర్ కర్నూల్ నూతన కలెక్టరేట్ కు మార్చాలని అన్నారు. చాలామంది ప్రజలు నాగర్ కర్నూల్ జిల్లా ఏర్పడినందుకు నాగర్కర్నూల్ ప్రాంతానికి వస్తారు. కాబట్టి అధికారులను కలవాలంటే ఇబ్బంది అవుతుంది కాబట్టి ఆర్ సి ఓ మరియు డిసిఓ ఆఫీసులను నాగర్ కర్నూల్ నూతన కలెక్టరేట్లోకి మారిస్తే అధికారులతో కలిసి మాట్లాడాలంటే పేద ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి తెలియజేస్తానని అన్నారు. కార్యక్రమంలో బిఎస్ఎఫ్ నాయకులు నడిమింటి సురేష్, శివ, రాకేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

